టెన్త్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించండి

భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మార్చి 14 : పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత కలెక్టరేట్‌లో పరీక్షల నిర్వహణపై ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన 20 పరీక్ష కేంద్రాల్లో 3,547 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. గంట ముందు నుంచే విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, చివరి నిమిషం వరకు వేచిచూడొద్దన్నారు. 20 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 20 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, 200 మంది ఇన్విజిలేటర్లు, ముగ్గురు కస్టోడియన్లు, ఇద్దరు రూట్ ఆఫీసర్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించినట్లు తెలిపారు. విధులు నిర్వర్తించే ఉద్యోగులు, సిబ్బంది సెల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనల ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమల్లో ఉంచాలన్నారు. సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో ఎన్ రాంకు మార్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, ఏంఈవోలు పాల్గొన్నారు.

రాజుపేటలో వినియోగదారుల సంఘం ఏర్పాటు

మంగపేట మార్చి14 : అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని రాజుపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిపి హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో గురువారం వినియోగదారుల సంఘాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలను చైతన్య పరిచేందుకు క్లబ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్లబ్ కన్వీనర్‌గా హెచ్ఎం రావుల భాస్కర్‌రావు, కో కన్వీనర్లుగా పాయం వీరనారాయణ, శనిగారపు జమున, రాజ్యలక్ష్మి, పద్మ, పావని, లావణ్య, మహాదేవి, ప్రమీల, బాలాజీ, లక్ష్మీనారాయణ, గడ్డం శ్రీనివాస్, వజ్జా సుజాత, పటాన్ ఆస్మా, రాచమల్ల సురేందర్ వ్యవహరించనున్నారు.

మెటీరియల్ సరఫరాకు టెండర్ల ఆహ్వానం

ములుగురూరల్, మార్చి14 : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ఆరు వసతి గృహాల్లోని విద్యార్థులకు అవసరమయ్యే మెటీరియల్ సరఫరాకు 19వ తేదీ మధ్యాహ్నం వరకు టెండర్ ఫారాలను పొంది దరఖాస్తు చేసుకోవాలని కొనుగోలు కమిటీ చైర్మన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న సాయంత్రం 4గంటలకు అదనపు కలెక్టర్ సమక్షంలో టెండర్ బాక్సులు తెరువనున్నట్లు చెప్పారు. వివరాలకు 83281 44387 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

మైనర్ డ్రైవింగ్‌తో తల్లి మృతి

ములుగురూరల్, మార్చి14 : అజాగ్రత్తగా, అతివేగంగా మైనర్ బైక్ నడుపడంతో అతని తల్లి మృతి చెందింది. ఈ సంఘటన ములుగు జిల్లాకేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగింది. గురువారం ఎస్సై వెంకటేశ్వర్ వివరాలు వెల్లడించారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన రొంటాల రమ తన కొడుకుతో పాటు సంధ్య అనే మహిళతో కలిసి ములుగు ప్రభుత్వ దవాఖానకు బైక్‌పై వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా సాధన స్కూల్ వద్ద జాతీయ రహదారిపై వెళ్తున్న కారును ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన రమను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం మృతి చెందింది. కాగా, మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టగా బైక్ నడిపింది పదో తరగతి విద్యార్థి అని, అజాగ్రత్తతో కారును వెనుక నుంచి ఢీకొట్టాడని తెలిపారు. ఈ క్రమంలోనే రమకు తీవ్ర గాయాలై మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. కాగా, మైనర్‌కు ద్విచక్ర వాహనం ఇచ్చిన శ్రీను అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. మైనర్లకు ద్విచక్ర వాహనం ఇచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ఎస్సై హెచ్చరించారు.

సాహితి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న ఆలుబాక గ్రామస్తులు

వెంకటాపురం (నూగూరు), మార్చి14 : ఆలుబాక గ్రామానికి చెందిన సుంకర సాహితి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మండలకేంద్రంలో గురువారం గ్రామస్తులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ శివాలయం సెంటర్ వరకు సాగింది. మృతురాలి తమ్ముడు తరుణ్, మేనమామ బాలకృష్ణ మాట్లాడుతూ మండలకేంద్రానికి చెందిన చిడెం హరీశ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, CHOUTAPALLY GOUTHAMI, D/o. CHOUTAPALLY RAJENDER (Old Name), R/o. 16-8-268, Abhanikunta, Warangal Dist., T.S., I have changed my name as PITTA SUDHA, W/o. PITTA SATHISH (New name).
NTW-00

CHANGE OF NAME

★I, SHANIGARAM NARSIMHA SWAMY (New Name), previously called SENIGARAM NARSIMHASWAMY (Old Name), R/o. H.No. 4-4-92/1, Kumarpally, Hanamkonda, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly declare.
NTW-00

VEHICLES FOR SALE

★TS06UB 6128 MARUTI RITZ Diesel-P Galif Mazam Mohammad 2016, AP25AD 3601 JOHN DEERE 5310 HARVESTER Chiranjeevi Reddy Yella 2010, Auction Date: 16-03-2024, Venue: Shriram Auto Mall India Ltd., Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 4-316, 4-317, 4-318, Ground Floor, Parkal, Warangal. Cell: 9704123166, 9989766426.
NTW-14028

VEHICLES FOR SALE

★TS24T 7904 APE Xtra LDX BS6 Diesel Venkateshwarlu Bejjala 2020, TS24T 7352 APE Xtra LDX BS6 Diesel Baggi Raju 2020, TS24H 8819 SONALIKA DI 745 Ramdhan Mudu 2023, Auction Date: 16-03-2024, Venue: Shriram AutoMall India Ltd. Punnel Cross Road, Bollikunta, Warangal. Cont: Shriram Finance Limited, H.No. 15-1-237, 2nd Floor, Opp: L.B. College, Mulugu Road. Cell: 9849981545, 9966196881.
NTW-14028

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City
బీబీనగర్‌లో 200 ఎ।। AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556
9182777557 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 MAHABUBABAD
9182777554 JANGAON
9182777565

జోరుగా ఇసుక అక్రమ రవాణా

- వాగుల్లో జేసీబీలతో తవ్వకాలు
- రాత్రివేళల్లో లారీల్లో తరలింపు

మేదరమెట్లలో డంప్ చేసిన ఇసుక

మొగుళ్లపల్లి, మార్చి 14 : మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోన్నది. అభివృద్ధి పనుల పేరిట జేసీబీలతో తవ్వకాలు జరిపి రాత్రి వేళ లారీల్లో తరలిస్తున్నారు. ట్రాక్టర్లు, లారీల యజమానులు రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలియకుండా కిందిస్థాయి సిబ్బందిని మచ్చిక చేసుకుని తమ పనిని సాఫీగా కొనసాగిస్తున్నారు. మండలంలో పెద్ద, చిన్న వాగులు ప్రవహిస్తుండగా కొర్కిశాల, వేములపల్లి, పోతుగల్లు, మొగుళ్లపల్లి, మేదరమెట్ల, ఇస్సిపేట, అంకుషాపురం గ్రామాల నుంచి ఇసుకను తహసీల్దార్ అనుమతితో తీసుకెళ్లేవారు. అది కూడా ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులకు మాత్రమే వినియోగించేవారు. అయితే ఇటీవల సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండడంతో అక్రమార్కులు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. కాగా, ఇటీవల మేదరమెట్లలోని వాగువద్దకు రెండు లారీలు, ఒక టిప్పర్ రాగా, జేసీబీతో ఇసుక నింపి పంపించినట్లు సమాచారం. కొర్కిశాల వాగు నుంచి 20 రోజులుగా రాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తున్నారు. కాగా, ఈ విషయమై పోలీసులు, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

కమిటీలను ఏర్పాటు చేస్తాం..

గ్రామాల్లో ఇసుక నియంత్రణకు కమిటీలను ఏర్పాటు చేస్తాం. ఇందులో గ్రామస్తులను భాగస్వామ్యులను చేస్తాం. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుని చర్యలు తీసుకుంటాం.
-సునీత, తహసీల్దార్

సమాచారం ఇస్తే చర్యలు..

ఇసుక తరలిస్తున్న సమాచారం ఇస్తే ట్రాక్టర్లు, లారీలను పట్టుకొని తహసీల్దార్‌కు అప్పగిస్తాం. గ్రామ పోలీస్ వ్యవస్థను మరింత అప్రమత్తం చేసి చర్యలు చేపడతాం. – మాధవ్, ఎస్సై

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం : బుదారంలో అభివృద్ధి పనులనకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

టేకుమట్ల/ మొగుళ్లపల్లి/ భూపాలపల్లి రూరల్/ గణపురం, మార్చి 14 : గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం ఆయన టేకుమట్ల, మొగుళ్లపల్లి, గణపురం, భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్, పంబాపూర్ గ్రామాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లిలో రూ. 5లక్షలతో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ, సోమనపల్లిలో రూ.22.25 లక్షలతో తాళ్లకుంట మరమ్మతు పనులు, గర్మిళ్లపల్లిలో రూ. 3.95 లక్షలతో అంబేద్కర్ కమ్యూనిటీ భవన ప్రహరీ, పెద్దంపల్లిలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, వెల్లంపల్లిలో రూ. 10.82 లక్షలతో ఊర చెరువు మరమ్మత్తు, మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లిలో రూ.22.70 లక్షలతో పెద్ద చెరువు మరమ్మతు, పెద్ద కోమటిపల్లిలో రూ.25.75లక్షలతో పెద్ద చెరువు మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. గణపురం మడలం బస్వరాజ్‌పల్లిలో రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం, పరుశురాంపల్లి, జంగుపల్లి గ్రామాల్లో రూ.20 లక్షలతో సీసీ రోడ్లు, రూ.25 లక్షలతో వెంకటేశ్వరపల్లి జీపీ భవన నిర్మాణం, ధర్మరావుపేటలో రూ.4.95 లక్షలతో రేణుకా ఎల్లమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ, నగరంపల్లిలో రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం, సీతారాంపురంలో రూ.10లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం, బుద్దారంలో వంగపల్లి వాణి చెరువు మరమ్మతు పనులను రూ. 36.60 లక్షలతో, గాంధీనగర్‌లో రూ.10 లక్షలతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం, రూ. 9.90 లక్షలతో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణం, రూ. 47,90 లక్షలతో ఎస్ఆర్ఎస్పీ డీబీఎం 38 పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమాల్లో టేకుమట్ల ఎంపీడీవో అనిత, ఏఈ రాజయ్య, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, కృష్ణారెడ్డి, కత్తి సంపత్, వంగ నరేశ్, కొయ్యల చిరంజీవి, సట్ల కొమురయ్య, కూర వెంకట రాజిరెడ్డి, సతీశ్‌రావు, రాజయ్య, శ్రీనివాస్‌రావు, శాస్త్రాల కిరణ్, కిరణ్ రావు, సంపత్, సదానందం, ఇరిగేషన్ అధికారులు, ఆమ్రపాలిని, భాస్కర్, మొగుళ్లపల్లి జడ్పీటీసీ జోరుక సదయ్య, ఆకుతోట కుమారస్వామి, దండ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, పులి మహేందర్‌రెడ్డి, సుధాకర్, యార రవికుమార్, శ్రీనివాస్, దేవేందర్‌రెడ్డి, సుగుణ, రాజేశ్వర్‌రావు, రాజు, రాము, రఫీ , గణపురం ఎంపీపీ కావటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, నాయకులు చోటేమియా, కుమార్ యాదవ్, మండల అధ్యక్షుడు రాజేందర్, ఇమామ్, ఎంపీటీసీ భవితా సుధాకర్, భాస్కర్‌రావు, సంపత్‌రావు, కుమారస్వామి, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

సైనిక్ పాఠశాలలో విద్యార్థులకు సీట్లు

టేకుమట్ల, మార్చి 14 : మండలకేంద్రంలోని శాంతినికేతన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఆల్ ఇండియా సైనిక్ పాఠశాలలో సీట్లు సాధించినట్లు హెచ్ఎం మియపురం హరీశ్‌కుమార్ తెలిపారు. జనవరిలో జరిగిన ప్రవేశ పరీక్ష ఫలితాలు గురువారం వెలువడగా దూడం రుత్విక, జే వ్యోం, ఎన్ నందకిశోర్ సీట్లు సాధించారన్నారు. విద్యార్థులు సీట్లు సాధించడంపై వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

కాటారం, మార్చి 14 : మండలంలోని గంగారం, విలాసాగర్ గ్రామాల శివారులోని మానేరు నది నుంచి కొద్ది రోజులుగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను వెంటనే అరికట్టాలని ఆయా గ్రామాల రైతులు మండల తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం ఇచ్చారు. రాత్రి పగలు తేడా లేకుండా మానేరు వాగు నుంచి లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తున్నారన్నారు. వాగులో ఇసుక నిల్వలు అడుగంటిపోవడంతో బోర్లలో నీరు అడుగంటి పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో రైతులు స్వామి, నయూమొద్దీన్, బాపు, నర్సింగరావు, రాంచందర్, గోరీబి, లక్ష్మణ్ ఉన్నారు.

మొగుళ్లపల్లి ఎస్సైగా అశోక్ బాధ్యతలు

మొగుళ్లపల్లి, మార్చి14 : మొగుళ్లపల్లి ఎస్సైగా గురువారం అశోక్ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన మాదవ్‌గౌడ్ బదిలీపై ఆసిఫాబాద్ వెళ్లగా రామగుండం కమిషనరేట్ మాదారం నుంచి అశోక్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పారిశ్రామిక రంగంలో అద్భుతాలు సృష్టించాలి

ఏటూరునాగారం, మార్చి 14 : పారిశ్రామిక రంగంలో యువత అద్భుతాలు సృష్టించాలని జాతీయ మిర్చి టాస్క్ బోర్డు డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సుగంధ ద్రవ్యాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేరా యువ భారత్ సుగంధ ఉద్యోగ మంథన్ శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సాంబశివరెడ్డి మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించేందుకు సూక్ష్మ, లఘు పరిశ్రమల శాఖ నుంచి జిల్లాలో క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించి, మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. స్పైసెస్ బోర్డు వరంగల్ రీజియన్ సహాయ సంచాలకుడు విజ్ఞిస్ట్ను సుగంధ ద్రవ్యాల ఎగుమతి దారులు, వ్యాపారులకు అందిస్తున్న రాయితీలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు స్పైసెస్ బోర్డు నుంచి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సురేశ్, ఎస్ఈఐ రూరల్ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహమాన్ షేక్, కళాశాల ప్రిన్సిపాల్ జే చిన్న, ములుగు, ఏటూరునాగారం ఎస్బీఐ మేనేజర్లు జనార్దన్, భిక్షపతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ రవీందర్ పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో ప్ల కార్డులతో నిరసన తెలుపుతున్న ఓసీ-2 భూ నిర్వాసితులు

మాకు నష్ట పరిహారం చెల్లించాలి

- లేకుంటే ఓసీ-2 పనులు అడ్డుకుంటాం
- సింగరేణి జీఎం కార్యాలయంలో ప్లకార్డులతో నిర్వాసితుల నిరసన

భూపాలపల్లి రూరల్, మార్చి 14: తమకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని ఓసీ-2 భూ నిర్వాసితులు జీఎం కార్యాలయంలో ప్ల కార్డులతో నిరసన తెలిపారు. గురువారం జీఎం బళ్లారి శ్రీనివాస రావు ఓసీ-2 భూ నిర్వాసితులతో నష్టపరిహారం చెల్లింపులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓసీ-2 ఫకీర్‌గడ్డ, ఆకుదారివాడ భూ నిర్వాసితులు జీఎంతో మాట్లాడారు. తమకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, లేకుంటే ఓసీని బందు చేస్తామని తెలిపారు. ఐదేండ్లుగా సింగరేణి యాజమాన్యం ఫకీర్‌గడ్డ, ఆకుదారివాడ రైతుల భూములు, ఇండ్లు తీసుకుంటామని కాలయాపన చేస్తున్నారని, 18 ఫిబ్రవరి 2019లో 30 రోజులు పాటు ఓసీ-2 పనులు జరుగకుండా అడ్డుకుంటే 30 రోజుల్లో పరిహారం చెల్లిస్తామని యాజమా న్యం హామీ ఇచ్చిందన్నారు. డిసెంబర్ 2022లో కలెక్టర్ భవేశ్ మిశ్రా మూడు నెలల్లో పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, ఇంత వరకు తమకు పరిహారం అందలేదన్నారు. 'అసలు పరిహారం ఇస్తరా.. ఇవ్వరా.. ఇంకా మాకు ఓపిక లేదు.. వెంటనే నష్టపరిహారం చెల్లించాలి' అని జీఎం కార్యాలయంలో ప్లకార్డులతో భూ నిర్వాసితులు నిరసనకు దిగారు. అనంతరం జీఎం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు బుర్ర రమేశ్, బుర్ర రాజయ్య, కోల రాజమల్లు, భీమనపల్లి మహేందర్, సెగ్గం శంకర్, సామల మధుసూదన్‌రెడ్డి, బుర్ర అనిల్, ఇస్లావత్ తిరుపతినాయక్, హతిరాంనాయక్ పాల్గొన్నారు.

గొత్తికోయలగూడేన్ని సందర్శించిన ఎంహెచ్ఎన్ జాయింట్ డైరెక్టర్

పీహెచ్‌సీనీ తనిఖీ చేస్తున్న ఎంహెచ్ఎన్ జాయింట్ డైరెక్టర్

వెంకటాపూర్, మార్చి 14 : మండలంలోని రోలుబండ గొత్తికోయలగూడేన్ని గురువారం మాతా సంరక్షణ, పోషణ (ఎంహెచ్ఎన్) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, డాక్టర్ సోజన్య, పీహెచ్‌సీ డాక్టర్ శ్రీకాంత్‌తో కలిసి సందర్శించారు. అంతకుముందు మండలకేంద్రంలోని పీహెచ్‌సీని తనిఖీ చేసి, ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సక్రమంగా జరుగుతుందా అని డాక్టర్ రిషిత, ఆస్పత్రికి వచ్చిన మహిళలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, మందుల నిల్వను తనిఖీ చేశారు. అనంతరం ట్రాక్టర్ సాయంతో 12 కిలోమీటర్ల అడవిలో ప్రయాణించి రోలుబండకు చేరుకొని గొత్తికోయల ప్రతి ఇంటికి వెళ్లి వారి వివరాలు, ఆరోగ్య పరిస్థితులు, వారికున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సదానందం, హెచ్ఈ భాస్కర్, ఏఎన్ఏంలు స్వప్న, అనురాధ, వజ్రమ్మ, ఎల్‌టి కృష్ణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి వర్తింపజేయాలి

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

మల్హర్, మార్చి14 : రాష్ట్రంలో రెండు వందల యూనిట్ల విద్యుత్ వినియోగించుకున్న ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకాన్ని వర్తింపజేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనల తర్వాత ఆయన బుధవారం రాత్రి కలెక్టర్ భవేశ్ మిశ్రాతో కలిసి ఆయన జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ అందించాలిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికీ పథకం వర్తించనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వారికి సైతం పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ మలహల్‌రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నిర్ణీత రుసుము కంటే ఎక్కువ తీసుకోవద్దు

మంగపేట, మార్చి14 : మీ సేవ కేంద్రాల్లో ధరణి దరఖాస్తుల ప్రాసెసింగ్ ప్రక్రియలో ప్రభుత్వ నిర్ణీత రుసుము కంటే అధికంగా డబ్బు తీసుకుంటే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వీర స్వామి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ పనులు చేయిస్తామని మీసేవ నిర్వాహకులు, దళారులు డబ్బులు వసూలు చేయడం, ప్రలోభాలకు గురిచేస్తే తహసీల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో తల్లులకు పాదపూజ చేస్తున్న పదో తరగతి విద్యార్థులు

తల్లీ..నీకు వందనం

పాదపూజ చేసిన పదో తరగతి విద్యార్థులు

కాటారం, మార్చి 14 :'తల్లీ... నీకు వందనం' అంటూ తల్లిదండ్రుల గొప్పతనం చాటుతూ పదో తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. మండలకేంద్రంలోని ఆదర్శ విద్యా సంస్థలో బుధవారం రాత్రి వీడ్కోలు వేడుకలు జరిగాయి. తల్లిదండ్రుల గొప్పతనం తెలిసేలా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలతో వారు భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, యోగా గురువులు గౌరోజు సదానందం, శ్రీనివాస్, వేద పండితులు కృష్ణమోహన్ శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, మార్చి 14 : రెండు నెలల డీఎస్సీ ఉచిత శిక్షణకు జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి డీ సునీత గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. డీఎడ్, బీఎడ్, టెట్ ఉత్తీర్ణులై ఉన్న అభ్యర్థులు అర్హులన్నారు. మార్చి 26 వరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ tsstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏప్రిల్ 3 నుంచి జూన్ 2 వరకు ఉచిత వసతి, భోజనంతో కూడిన శిక్షణ వరంగల్‌లో ఇవ్వనున్నట్లు తెలిపారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కృష్ణకాలనీ, మార్చి 14: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రెడ్డికాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలను ఘనంగానిర్వహించారు. ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ కరుణ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహారం తీసుకోవడంతో పిల్లలు, బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. చిన్న పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ విద్య అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరితారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకురులో వైద్య శిబిరం

వాజేడు, మార్చి 14 : మండలంలోని చెరుకురు గ్రామంలో గురువారం పేరూరు వైద్యాధికారి రహిల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 35 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి జ్వరం ఉన్నట్లు గుర్తించారు. వారికి వైద్యం అందించడంతోపాటు తీసుకోవాల్సిన జగ్రత్తలపై సూచనలు చేశారు. బలహీనంగా ఉన్నవారితో పాటు ఒంటి నొప్పులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నవీన్, లక్ష్మి, జయంత్, అశ్విని పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

లలిత ఫొటో వద్ద నివాళులర్పిస్తున్న పుట్ట మధుకర్

కాళేశ్వరం,(మహాదేవపూర్) మార్చి 14: మహాదేవపూర్ మండలంకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత అత్త లలిత ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ వారి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వె